# సెవన్త్ కిల్లర్



MB PUBLICATIONS

మధుబాబు

# సెవన్త్ కిల్లర్

రచన

మధుబాబు

Kinige

© Author
© Madhu Baabu
This digital book is published by -
కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# సెవన్త్ కిల్లర్

ఉదయం పది గంటల సమయంలో సి.బి.ఐ. హెడ్‌క్వార్టర్స్ ముందు రెడ్ కలర్ జాగ్వార్‌ని ఆపి క్రిందికి దిగింది బిందు. హేండ్ బేగ్‌ని భుజానికి తగిలించుకున్నది. మాస్టర్ షాడోని ఎత్తుకోవటం కోసం చేతులు జాపింది.

మొట్ట మొదటి బర్త్‌డేని జరుపుకోవటానికి రెడీ అవుతున్నాడు మాస్టర్ షాడో. ఫుట్‌బాల్ దొర్లినట్లు గునగునా నడవటాన్ని నేర్చుకున్నాడు. మాటలు మాత్రం ఇంకా రాలేదు. జాగ్వార్ సీట్లోనుంచి ఛెంగున లేచి తల్లి చేతుల్లోకి దూకాడు.

ఆ వేగానికి వెనక్కి పడపోయి ఆఖరి క్షణంలో అతి నేర్పుగా తమాయించుకున్నది బిందు. "రాను రాను నీకు వెధవ తెలివి తేటలు చాలా అధికం అయిపోతున్నాయి. ఇంటికి పోయిన తర్వాత నీ పని చెపుతాను....." కోపంగా అంటూ అతన్ని తీసుకుని హెడ్‌క్వార్టర్స్ లోకి ఎంటర్ అయింది.

అక్కడ పని చేస్తున్న వారందరూ ఆమెకు పరిచయమే...... షాడోకి వున్నట్లుగా పూర్తి సెక్యూరిటీ క్లియరెన్స్ కలిగి వుండటం వల్ల, ఆమెను ఆటకాయించలేదు వారెవరూ. సరాసరి కులకర్ణిగారి ఆఫీసు రూమ్ ఎదుటికి నిరాటంకంగా వెళ్ళనిచ్చారు.

అర్జంట్‌గా డిస్పాచ్ చేయవలసిన పేపర్స్‌ని అతి శ్రద్ధగా టైప్ చేస్తోంది కులకర్ణిగారి సెక్రటరీ సులోచన. అనుకోని విధంగా తన ఎదుట ప్రత్యక్షం అయిన బిందును చూసి ఆశ్చర్యపోయింది.

తల్లి దగ్గిర్నించి అమాంతంగా ఆమె టేబిల్ మీదికి దూకేశాడు మాస్టర్ షాడో. సులోచన జాగ్రత్త పడేలోపుగానే టైప్ రైటర్ హేండిల్‌ని పట్టుకుని బలంగా ఒక గుంజు గుంజాడు.

హేండిల్ పాటు కదిలింది టైప్ రైటర్...... నునుపుగా వున్న టేబిల్ టాప్ మీది నుంచి స్పీడ్‌గా జరిగి క్రింద పడిపోయింది. పెద్ద శబ్దం చేస్తూ ఊడి అవతల పడిపోయింది హేండిల్.

కన్నుమూసి కన్ను తెరిచేటంతలో జరిగిపోయింది ఆ సంఘటన. నోరు తెరుచుకు నిలబడిపోయిన బిందును, సులోచనను చూసి చిన్నగా నవ్వారు తన గదిలో నుంచి తల బయటికి పెట్టిన కులకర్ణి.

టేబిల్ మీది నుంచి దూకి ఆయన దగ్గిరికి పరిగెత్తేందుకు రెడీ అవుతున్న బిడ్డడి వెన్నుమీద గట్టిగా ఒక దెబ్బ వేసింది బిందు.

“వెధవ్వి నువ్వు. వట్టి రాస్కెల్‌వి...... వద్దు వద్దని అనుకుంటూనే నిన్ను వెంటబెట్టుకు వచ్చాను. ఇంటికి పోయిన తర్వాత నీ వీపు విమానం మోత మోగించకపోతే నేను పేరు మార్చుకుంటాను” విపరీతమైన ఆగ్రహంతో కంపించిపోతూ అతన్ని హెచ్చరించి చెవిని గట్టిగా మెలిపెట్టింది.

వెన్ను మీద పడిన దెబ్బ విపరీతమైన బాధను కలిగించింది కాబోలు, బిక్కముగం పెట్టేశాడు మాస్టర్ షాడో..... తల్లి తన చెవిని పట్టుకున్న వెంటనే ఏడుపు మొదలు పెట్టటానికి సిద్ధం అయ్యాడు. అంతలోనే అతని అటెంక్షన్‌ని డైవర్ట్ మరో అంశం.

సులోచన టేబిల్‌ని ఆనుకుని గోడమీద ఆరేంజ్ చేయబడి వున్నాయి రకరకాల ఎలక్ట్రానిక్ బటన్స్. వాటిలో కొంచెం పెద్దదిగా వున్న రెడ్ కలర్ బటన్ మీద పడింది అతని చూపు...... చెవిని పట్టుకున్న తల్లి చేతిని బలవంతంగా వదిలించుకుని, అమిత వేగంతో ఆ బటన్ దగ్గిరికి పోయి చేతిని జాచాడు.

“ వద్దు.... వద్దు.....వద్దమ్మా.....వద్దు” ఖంగారుగా అరిచింది సులోచన.

“మైగాడ్ బిందూ.... స్టాఫ్ హిమ్.....స్టాప్....” ఆందోళన నిండిన కంఠంతో హెచ్చరించారు కులకర్ణి.

“ ఆగరా....ఆగు....ఆగిపో.....” బిగ్గిరిగా హెచ్చరించి, వెనక్కి లాగేసింది బిందు.

అప్పటికే జరిగిపోయింది జరుగవలసిన డేమేజి. రెడ్ బటన్ మీద మాస్టర్ షాడో చేయి పడిన మరుక్షణం యాక్టివేట్ అయింది సి.ఐ.బి. హెడ్‌క్వార్టర్స్‌ని కవర్ చేసే సెక్యూరిటీ డ్రిల్లింగ్.

“ అటెంక్షన్ .... అటెంక్షన్ ఎవ్రీబడీ..... అవర్ బిల్డింగ్ ఈజ్ ఇన్ గ్రేవ్ డేంజర్.... వెకేట్ యువర్ ప్లేసెస్..... బేస్‌మెంట్‌లో వున్న సెక్యూరిటీ బంకర్స్‌లోకి వెళ్ళిపోవాలి అందరూ. కమాన్..... మూవ్....” ఖంగు ఖంగుమంటున్న ఎలక్ట్రానిక్ కంఠం ఒకటి హెడ్‌క్వార్టర్స్‌లో వున్న వారందరినీ హెచ్చరించటం మొదలు పెట్టింది.

భూకంపం వచ్చినప్పుడు హడావుడి పడినట్లు ఒకరినొకరు నెట్టుకుంటూ కదిలారు సి.ఐ.బి. స్టాఫ్ అందరూ..... నలభై క్షణాల్లో తమ తమ ఎంక్లోజర్స్‌ని వదిలి, బేస్‌మెంట్‌లో నిర్మించబడి వున్న బంకర్స్ దగ్గిరికి వెళ్ళిపోయారు.

బరువైన రైఫిల్స్‌ని, అత్యంత ఆధునికమైన రివాల్వర్స్‌ని రెడీగా పట్టుకుని పై అంతస్థులోకి పరిగెత్తుకు వచ్చిన సెక్యూరిటీ సిబ్బందిని చూసి గాఢంగా నిట్టూర్చారు కులకర్ణి.

" వాటీజ్ ఇట్ సార్? వాట్ హేపెన్డ్??" కులకర్ణిగారి గది ఎదుట కొంపలు అంటుకుపోయే ప్రాబ్లమ్ ఏదో ఎదురుపడి వుంటుందన్న భయంతో ఆఘమేఘాల మీద వచ్చిపడిన సెక్యూరిటీ కాప్టన్ వాసు, ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు.

అపర ఘటోత్కచుడి వంటి అతని పర్సనాలిటీని అదే పనిగా పరికించటం మాస్టర్ షాడోకి మహా ఇష్టం. విశాలమైన వాసు భుజస్కంధాల మీద కూర్చుని, అతన్ని అటూ ఇటూ పరిగెత్తించటం అతనికి మహా సరదా....

తనను ఆడించటం కోసమే అతను అక్కడికి వచ్చాడన్న అభిప్రాయంతో, మరోసారి తల్లి చేతుల్ని వదిలించుకుని అతనికేసి జంప్ చేశాడు.

హెడ్‌క్వార్టర్స్‌ని అల్లకల్లోలం చేసింది అతని ఆకతాయితనమేనని గ్రహించి, ఇంకోసారి బిందు అతని వెన్నుమీద దెబ్బ వేయకముందే, మర్రిచెట్టు మొదళ్ళవంటి తన బాహువుల్లోకి అతన్ని తీసుకుని వెనక్కి జరిగాడు సెక్యూరిటీ కాప్టన్ వాసు.

" మీ పని పూర్తి అయ్యేదాకా నా దగ్గిర వుంచుకుంటాను.... మీరు మీ పని చూసుకోండి మేడమ్......" అని బిందుతో అంటూ, అవతలి గదిలోకి తీసుకుపోయాడు.

అతని చేతుల్లోనుంచి భుజాల మీదికి ఎగబ్రాకి కిలకిలా నవ్వుతున్న మాస్టర్ షాడోని చూస్తూ గాఢంగా నిట్టూర్చారు కులకర్ణి.

“వీడిని భరించటం నీ వల్ల కాదు బిందూ..... టెన్షన్ పెరిగిపోయి హెల్త్ ట్రబుల్స్ వచ్చేస్తాయి. జపాన్ పంపించేయ్...... అక్కడి కుంగ్ ఫూ విద్యాలయంలో పడేస్తే తిక్కవదిలిపోతుంది. ......” అంటూ తన గది తలుపుల్ని బార్లా తెరిచారు.

ఎర్రబడిన వదనంతో లోనికి పోయి, ఆయన టేబిల్ ఎదుట వున్న కుషన్ ఛైర్లో కూర్చున్నది బిందు.

లావుపాటి సిగార్‌ని కోటు జేబులో నుంచి బయటికి తీసి, లైటర్‌తో వెలిగించుకుంటూ ఆమె ముఖంలోకి చూశారు కులకర్ణి.

“రాజూ హెడ్‌క్వార్టర్స్‌కి తిరిగి రావటానికి ఇంకా నాలుగైదు రోజులు పడుతుంది. సింగపూర్‌లో వున్నాడు ఇప్పుడు......” షాడోని గురించి తెలుసుకోవటం కోసమే ఆమె అక్కడికి వచ్చి వుంటుందనే నమ్మకంతో, ఆమె పెదవులు విప్పకముందే చెప్పారాయన.

“రాజును గురించి రాలేదు నేను.... మా బడుద్ధాయ్ బర్త్‌డేని గురించి చెప్పటానికి వచ్చాను..... ఎల్లుండి సాయంత్రం వాడి బర్త్‌డే పార్టీ ఎరేంజ్ చేయాలని అనుకుంటున్నాను.......” వెంటనే తను వచ్చిన పని బయటపెట్టింది బిందు.

మాస్టర్ షాడో బర్త్‌డే పార్టీ అనేమాట చెవులపడే సరికి విపరీతమైన అనీజీనెస్ కులకర్ణిగారిని ఆవరించుకున్నది.

అవకాశం దొరికిన మరుక్షణం షాడోని అతని కుటుంబాన్ని హతమార్చటానికి అనుక్షణం ప్రయత్నిస్తూనే వుంటారు అతని శత్రువులు.... దిన దిన గండం నూరేళ్ళ అయుష్షు మాదిరి జీవించే ఆ కుటుంబానికి సెక్యూరిటీ అరేంజ్‌మెంట్స్ చేయటంలో చాలా చాలా ఇబ్బందుల్ని ఎదుర్కుంటున్నది సి.ఐ.బి. సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్. షాడో దగ్గిర లేని సమయంలో ఇప్పుడు బర్త్‌డే పార్టీలు, అన్నదాన కార్యక్రమాలు అంటూ బజారుకెక్కితే దక్కుతాయా పరువులు ??

"ప్లీజ్ బిందూ....ప్రస్తుతానికి నీ ఆలోచన్ను పోస్ట్‌పోన్ చేసేయ్..... రాజూ వచ్చిన తర్వాత నాలుగు రోజులు ఆలస్యం అయినా, ఏదో ఒకటి చేద్దాం..... అంతవరకూ నువ్వు ఓపికపట్టి వెయిట్ చేయటం బాగుంటుంది......." రెండే రెండు క్షణాలు ఆలోచించి అప్పటికప్పుడు ఒక నిర్ణయానికి వస్తూ కన్విన్స్ చేయటానికి ప్రయత్నించారాయన.

విపరీతమైన కోపంతో ముఖం ఎర్రబడిపోతుండగా, చివాలున కుర్చీలో నుంచి లేస్తుందనీ, విస విసా బయటికి వెళ్ళిపోవటమో, సి.ఐ.బి.ని గురించి, సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్‌ని గురించి తన అభిప్రాయాన్ని ఘాటయిన మాటలతో తేటతెల్లం చేయటమో జరుగుతుందని భావించారాయన.

దారుణంగా తప్పిపోయింది ఆ భావన.

ముఖంలో ఎటువంటి ఫీలింగ్స్ కనుపరచకుండా కుర్చీలో నుంచి లేచింది బిందు.

"ఇట్సాల్ రైట్ సర్.... లేక లేక పుట్టిన ఒక్కగానొక్క బిడ్డకు పండుగ జరుపుకోవటానికి పదిసార్లు ఆలోచించవలసిన దుర్భర పరిస్థితిలో వున్నందుకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2262**

* * *

**Read other books of Madhu Babu @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20**